వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 04 జూలై 2023

బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో ఎస్పీ అన్బురాజన్ విచారణ

ఖాజీపేట, జూలై 3

ప్రభాతవార్త :

కడపజిల్లా ఖాజీపేట మండల పరిధిలోని బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో రెండు రోజుల క్రితం ఆరోతరగతి విద్యార్థి సోహిత్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆధ్వర్యంలో పోలీసులు విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ అన్బురాజనే స్వయానా పాఠశాలకు చేరుకుని పాఠశాల పరిసరాలను పరిశీలించారు. , సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా విద్యార్థి పై అంతస్తు నుంచి కిందపడి చనిపోయాడని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. విద్యార్థి మృతి పై పాఠశాల సిబ్బందిని ఒక్కొక్కరిగా విచారించారు. విద్యార్థి ఎలా చనిపోయాడన్న దానిపై వారి నుంచి వివరాలు సేకరించారు. విచారణ పూర్తయిన తర్వాత ఎస్పీ అన్బురాజన్ మీడియా సమావేశం ద్వారా పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎస్పి అన్బురాజన్ తెలిపారు

ఆర్జిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, జులై 03, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక "స్పందన" కార్యక్రమం ద్వారా.. అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ .విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి కలెక్టర్ .విజయ్ రామరాజు తోపాటు జేసి జి.గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డ్వామ, డిఆర్డీఏ పీడిలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుండి అందే విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, హౌసింగ్ పీడి కృష్ణయ్య, జిజిహెచ్ సూపర్ ఇన్ టెన్ డెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్ డఖ్ల్యూ ఎస్ ఎస్ ఈ వీరన్న, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జేడీ డా.శారదా, పంచాయతీరాజ్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థలో సంస్కరణలు ..!

ప్రక్షాళనకు కేంద్రం సన్నాహాలు ..!! - బదిలీల నిర్వహణకు ముగ్గురితో కమిటీ...!!

రాయచోటి, జూలై 3 ప్రభాతవార్త :

సహకార వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది ఆ దిశగా అడుగులు వేస్తుంది దేశవ్యాప్తంగా సహకార సంఘాల పనితీరుకు ఒకే విధానం ఉండేలా నిర్ణయించింది. ఇందుకు సంస్కరణలు అమలులోకి తెస్తుంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో(పిఎసిఎస్) పనిచేస్తున్న సీఈఓ ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించింది మరోవైపు సొసైటీల కంప్యూటరీకరణ రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెలలో ప్రాథమిక ప్రక్రియ పూర్తి చేసేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఉమ్మడి జిల్లాలో 72 కడప జిల్లాలో 47 అన్నమయ్య జిల్లాలో 25 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో వివిధ కేడర్లలో ఉద్యోగులు పనిచేస్తున్నారు హెచ్ఆర్సీ పాలసీ అమల్లో భాగంగా బదిలీలు చేయాలని ప్రతిపాదన వచ్చింది అయితే దీనిని వ్యతిరేకిస్తూ కొంతమంది సొసైటీ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. తర్వాత కేసు ఉపసంహరించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జీతభత్యాలు ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద చెల్లించే విధంగా స్పష్టమైన హామీ లభించిన తర్వాత సంస్కరణలు చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు సొసైటీలలో ఉద్యోగిగా చేరినప్పటి నుంచి పదవి విరమణ చేసే వరకు అందులోనే కొనసాగుతారు ఏళ్ల తరబడి ఒకే సొసైటీలో పనిచేయడంతో రాజకీయ ఒత్తిడి తో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సహకారంగ ప్రక్షాళనలో భాగంగా అందులో పనిచేస్తున్న సీఈవో ఉద్యోగులు తొలిసారిగా బదిలీ చేయడానికి రంగం సిద్ధమైంది ప్రస్తుతం బదిలీల కోసం సంఘాల జిల్లా కేంద్ర సహకార సెంట్రల్ బ్యాంక్ చైర్ పర్సన్ సీఈఓ డిసిఓలతో ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వ సంస్కరణలో భాగంగా బదిలీలు తప్పనిసరిగా జరగనున్నాయి. దీంతోపాటు ఉద్యోగుల వేతనాల కోసం ఆప్కాబ్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, అజమాయిసీలో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయనున్నారు త్వరలోనే హెచ్ఆర్ పాలసీ అమలు చేయనున్నారు హెచ్ఆర్ అమలయితే ఉద్యోగులకు పర్సనల్ లోన్ రెండు లక్షలు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షలు అందనుంది అదేవిధంగా సిబ్బందికి పే స్కేల్ కూడా ఖరారు కానుంది. దీనివల్ల సొసైటీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉన్నట్లు బ్యాంక్ అధికార వర్గాలు చెబుతున్నాయి అలాగే సంఘాల్లో రికార్డులు మ్యానువల్ గానే నిర్వహిస్తున్నారు. రైతుల రుణాల మంజూరు నుంచి రికవరీల వరకు అన్ని సర్దుబాటుతో సరిపెట్టేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి వీటికి అడ్డుకట్ట వేసేందుకు ఇకపై సంఘాల లావాదేవీలన్నీ కంప్యూటర్ చేయాలని నిర్ణయించారు ఈ పనిని కో ఆస్ట్ ఇండియాకు అప్పగించారు. కలెక్టర్ చైర్మన్ సీఈవో కన్వీనర్ డి సి ఓ ఇప్కాన్ నాబార్డ్ నుంచి ముగ్గురితో జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు అయింది. ఇటీవల ఈ మేరకు సీఈఓ లకు శిక్షణ ఇచ్చారు. అనంతరం కార్యదర్శి బ్రాంచ్ పరిశీలకులు సొసైటీల సమగ్ర వివరాలను ఎస్ హెచ్ ఆర్(ఫస్ట్ గ్రౌండ్ రిపోర్ట్) అప్లోడ్ చేశారు ఇందులో సొసైటీ పేరు రిజిస్ట్రేషన్ నంబర్ పాలకవర్గం చిరునామా సిబ్బంది కంప్యూటర్ పరికరాలు వివరాలు పొందుపరిచారు. జిల్లా ఆడిటర్ బ్రాంచ్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలి పిఎసిఎస్ రైతులకు రుణ మంజూరు చేసిన రుణ వాయిదాలు చెల్లించిన నేరుగా రాష్ట్రస్థాయిలో అధికారులు తెలుసుకునేలా దస్త్రాలన్నిటిని కంప్యూటర్ చేస్తున్నారు. ఇవన్నీ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి చాలా చోట్ల ఇప్పటికే కంప్యూటరీకరణ పూర్తి కావచ్చింది. ఈ సంస్కరణల

వల్ల దేశవ్యాప్తంగా రైతులు తీసుకున్న అప్పు చెల్లించిన బకాయిలు అన్ని వివరాలు పగడ్బందీగా ఉంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ. 2919 కోట్లు రుణాలు లక్ష్యం

ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాలో 2023 24 ఆర్థిక సంవత్సరానికి 29 19 కోట్ల రుణాలను అందించడం జిల్లా కోపరేటివ్ సహకర బ్యాంక్ లక్ష్యంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో దీర్ఘకాలిక స్వల్పకాలకు రుణాల కింద రూ.534 కోట్లు వ్యవసాయం సహా మిగిలిన రంగాలకు రుణాలు అందించే దిశగా సహకార బ్యాంకు ముందుకు వెళ్తున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు ప్రస్తుత ఖరీఫ్ లో 500 కోట్ల రుణాలు అందించడమే ధ్యేయంగా వెళ్తున్నామని, ఇందులో వ్యవసాయ రుణాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 72,000 మందికి వ్యవసాయ రుణాల అందించనున్నారు. కడప జిల్లాలో 52 880 మందికి అన్నమయ్య జిల్లాలో 17120 మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలు అందాలన్నదే జగనన్న సురక్ష లక్ష్యం

రాయచోటి, జూలై 3 ప్రభాతవార్త :

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమము, ప్రభుత్వ సేవలు అందాలనేదే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యం అని. ఈ కార్యక్రమాన్ని పటిష్టవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టరు గిరీష పి.ఎస్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జగనన్న సురక్ష, విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ అంశాలపై జిల్లా అధికారులు ఆర్డీవోలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, టాస్క్ ఫోర్స్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటి నుంచి ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదని మాట రాకూడదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సేవలు అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ఇంకా ఎక్కడైనా వాలంటీర్లు ఇంటింటి సర్వే చేయకుండా ఉంటే సంబంధిత తాసిల్దార్, ఎంపీడీవోలు వెంటనే సర్వే చేయించి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఒకవేళ వాలంటీర్ పోస్ట్ ఖాళీ ఉంటే మరొకరికి ఇన్చార్జి ఇచ్చి వెంటనే సర్వే చేయించాలని ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులను జగనన్న సురక్ష శిబిరాలలో పరిష్కరించాలని చెప్పారు. వివిధ కారణాలవల్ల పథకాలు అందకుండా మిగిలిపోయిన వారికి కూడా పథకాలు అందించాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రజా శ్రేయస్సు కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. అనంతరం సర్వే ప్రగతిపై మండలాల వారీగా సమీక్షించారు. జిల్లాలో జూలై 15లోగా యుద్ధ

ప్రాతిపదికన వందశాతం విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్మెంట్ జరగాలని జీరో డ్రాప్ఔట్స్ ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గత ఏడాది 2022-23 లో ఒకటి నుంచి పదవ తరగతి వరకు 2,56,000 మంది ఎన్రోల్ కాగా, ఈ ఏడాది జూన్ మాసాంతం నాటికి 2,41,000 మంది ఎన్రోల్ కావడం జరిగిందన్నారు. మిగిలిన 12 వేల మంది తరగతి వారీగా ఎన్రోల్మెంట్ పై సంబంధిత మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు పాఠశాల వారీగా విచారణ చేసి వారందరినీ పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి ప్లే స్కూల్ నుంచి ఒకటవ తరగతిలోకి, అలాగే ఆరు, ఎనిమిది, తొమ్మిదవ తరగతిలలో పూర్తిగా జాయిన్ అయ్యేలా చర్యలు తీసుకొని జీరో డ్రాప్ అవుట్స్ ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి ఫెయిల్ అయిన వారందరినీ మరలా పదిలో ఎన్రోల్ చేయాలని, ఆ విధంగా చేయడం వల్ల వారికి అమ్మబడి జగనన్న విద్యా కానుక మధ్యాహ్నం భోజన పథకం తదితరాలు వర్తిస్తాయన్నారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రప్రభ వాహనంపై సౌమ్యనాథస్వామి



నందలూరు, జులై 3

ప్రభాతవార్త

నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీ సౌమ్యనాథస్వామి వారు దర్బార్ అలంకారంలో భక్తులకి దర్శనభాగ్యం కల్పించారు. తిరుచ్చి మాడవీధుల్లో కోలాటాలు, చెక్కభజనలు, గోవింద నామాల నడుమ ఊరేగింపుగా సాగింది. ఈ ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే నేడు జరిగే స్వామివారి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు డిప్యూటి ఇఒ నటేష్బాబు, ఆలయ అధికారి దిలీప్లు తెలిపారు.

పందుల తరలింపుపై అధికారుల చర్యలు ఏమయ్యాయి?

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పందులు తరలించాలంటూ ఫిర్యాదు

ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇంటి ముందే పందులను వదిలిన పెంపకందారులు

బద్వేలు అర్బన్, జూలై 03 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో రోజు రోజుకూ పందుల సంచారం అధికమవుతోంది. ప్రాణాంతకమైన వ్యాధులకు కారణమవుతున్న పందులను ఊరి బయటికి తరలించాలని పట్టణంలోని అనేక వార్డుల ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ పందులను తరలించడంలో పూర్తిస్థాయిలో అధికారులుగానీ, ప్రజా ప్రతినిధులు గానీ తగిన చర్యలు తీసుకోకపోవడం వలన పట్టణ వాసులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో 6వ వార్డులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వార్డులో అధికంగా తిరుగుతున్న పందులను బయటికి తరలించాలని వార్డుకు చెందిన వేణుగోపాల్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అయితే పందుల సంచారాన్ని అరికట్టాలని ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇంటి ముందే అధికంగా పందులను తీసుకువచ్చి పందుల యజమానులు వదిలేయడం వలన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాంతకరమైన వ్యాధులకు కారణమవుతున్న పందులను ఊరి బయటికి తరలించడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని పట్టణంలోని పలువురు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి మున్సిపల్ శాఖ అధికారులు అనేక దఫాలుగా ప్రత్యేక సమావేశాలలో పందులను ఊరి బయటికి తరలిస్తామని చెప్పినప్పటికీ పందులను తరలించడంలో మాత్రం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా

6వ వార్డులో రోడ్డుపైన పందులను వదిలి వెళుతున్న పందుల యజమానులు.

సంబంధించిన అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ బద్వేలు పట్టణంలో అధికంగా సంచరిస్తున్న పందులను ఊరి బయటికి తరలించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

పందులను దూరంగా తరలిస్తాం :

మున్సిపాలిటీ పరిధిలో సంచరిస్తున్న పందులను ఊరి బయటికి తరలించే విధంగా చర్యలు తీసుకుంటాం. 6వ వార్డులో పందులను తరలించాలంటూ ఫిర్యాదు చేసిన వేణుగోపాల్ అనే వ్యక్తి ఇంటి వద్దనే పందులను వదిలిన వారిపై విచారించి తగిన చర్యలు తీసుకుంటాం.

– కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్.

వైభవంగా సీతారాముల కాల్యాణం

ఒంటిమిట్ట, జులై3, ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయంలో సోమవారం పౌర్ణమి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జామునే మూల విరాట్లకు అభిషేక ం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్కుమార్లు ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి కల్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్యకల్యాణ తంతును ప్రారంభించారు. ఉదయ ం 10.30 గంటలకు కల్యాణోత్సవంను ప్రారంభించారు. వేద మంత్రాలనడుమ ఉత్స వమూర్తులకు జిలకరా బెల్లం ఆమర్చారు. ఆనంతరం మాంగల్యా దారణ నిర్వహించారు. సోమవారం గురుపౌర్ణమికావడంతో జిల్లాలో

ని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణంను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు ధనుంజయ, ప్రవీణ్కుమార్రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ ఒకరు మృతి

మదనపల్లెక్రైం, జులై 3

ప్రభాతవార్త :

మృతి చెందిన శివకుమార్

ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీ కొని ఒకరు అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. నిమ్మనపల్లె మండలం గార్లబురుజుకు చెందిన శివకుమార్(28) మదనపల్లె నుంచి ద్విచక్రవాహనంలో స్వగ్రామానికి వెలుతుండగా గుడిసివారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సమయంలో వెనుక వస్తున్న ఆటో వారిని తప్పించబోయి బోల్తాపడింది. ఇందులో ప్రయాణిస్తున్న ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారిని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకొని సిఐ సత్యనారాయణ పరిశీలించి శివకుమార్ మృతదేహాన్ని పంచానామా నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మరో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తూ గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

టిడిపి మెనిఫెస్టోతో జగన్కు వెన్నులో వణుకు

భవిష్యత్కు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

చిన్నమండెం, జూలై 3 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని సోమవారం నాడు తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి చిన్నమండెం మెయిన్ రోడ్డు, హరిజనవాడ, బలిజపల్లె, బస్ స్టాండ్ వరకు.. నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దోస్కో దాచుకో అన్న రీతిలో పాలన సాగుతుందని రమేష్ కుమార్ రెడ్డి విమర్శించారు ఇసుక, మద్యం, రేషన్ బియ్యం అక్రమ రవాణా వైసీపీ నాయకులకు కనుసన్నల్లో సాగుతుందని ఆరోపించారు ఒక్క ఛాన్స్ అంటూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం బ్రష్టు బట్టి పోవడమే కాకుండా రాష్ట్ర అభివృద్ధి 50 ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి వార్డులో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో కొనసాగిస్తున్న అవినీతి, అరాచక, నియంతృత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. సామాన్యులు ఉపయోగించే నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ విద్యుత్తు ఆర్టీసీ చార్జీలు

గ్యాస్ ధరలు విపరీతంగా పెంచేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలో చెత్త పన్ను, ఇంటి పన్ను, నీటి పన్నులు వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పేదల సొంతింటి కలగానే మిగిలిపోతుందని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా లక్షలు ఇండ్లు నిర్మిస్తున్నామని వైసిపి ప్రభుత్వం ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జగనన్న కాలనీల పేరుతో నివాసానికి పనికిరాని ప్రాంతాలలో అధికారులు ఇంటి పట్టాలిస్తే లబ్దిదారులు అక్కడ ఇల్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వమే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం నరసింహరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, మల్ రెడ్డి, టి .వేణుగోపాల్,క్రిష్ణా రెడ్డి, బాబు, రామూర్తి, చంద్ర, సురేంద్ర, రామాంజులు, రామయ్య, కొండయ్య, రమణయ్య, యూనిట్ ఇంచార్జ్లు, చెన్నకృష్ణ రెడ్డి, దేవగోపాల్ నాయుడు,బాసిత్ ఖాన్,మాజీ మండల అధ్యక్షులు వెంకటాద్రి , మండల బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు శివయ్య, రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప డాన్.సాయి కుమార్, మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఆటోలు ఢీ

మహిళ మృతి - మరో 8 మందికి గాయాలు

రామాపురం, జూలై 03 ప్రభాతవార్త :

కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగు ఆటో ఢీకొని జై నాబి (58) అనే మహిళ మృతి చెందగా మరో 8 మందికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గువ్వల చెరువు చెందిన ఎస్ షబీనా, ఎస్ జై నాబి. రహమతున్, మున్ని. శ మా బుబ్ చాంద్ పాలెం రమణ. సాంబశివయ్య. రామచంద్ర. చిన్న రెడ్డెయ్య లు రామాపురంకు డ్వాక్రా పని మీద మరో కొంతమంది. బ్యాంకులో పని కోసం ఆటోలో రామాపురంకు వెళుతుండగా మార్గమధ్యంలోకి కొత్త రోడ్డు నారయణపురం సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో 9మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి రామపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ తరలించి చికిత్స పొందుతూ జైనాబి మహిళ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మిగిలిన వారు చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ సూచన

కడప, జూలై 03 ప్రభాతవార్త :

01-01-2024 నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించేలా అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2024 అమలుపై.. జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర గౌడ్ లతో కలిసి.. జిల్లాలోని అన్ని పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్.ఎస్.ఆర్) - 2024 ప్రకారం.. 01-01-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడిని ఓటరు జాబితాలో చేర్చుటకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందుకోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో రేషనలైజేషన్ ప్రక్రియను ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ ఇంకా ఓటరు లిస్టులో పేర్లు నమోదు చేసుకోని అర్హులయిన వారంతా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎలక్ట్రాల్ వెరిఫికేషన్ ప్రోగ్రాం (ఇవిపి) వేగవంతంగా చేపట్టాలని.. ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు తమ పేర్లలో, కుటుంబ సభ్యుల పేర్లలో, వయస్సులో, చిరునామాలో తేడాలు ఉంటే సరి చేసుకోవాలని ఈ అవకాశాన్ని జిల్లాలోని ఓటర్లు ఈ అక్టోబర్ 16వ తేదీ వరకు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 17న

నమోదిత దరఖాస్తుల జాబితా (డ్రాఫ్ట్ నోటిఫికేషన్) విడుదల చేస్తారని, అదే రోజు నుండీ క్లెయిమ్స్ స్వీకరణ, అబ్జక్షన్స్ విచారించి.. 05.01.2024 తుది ఓటరు జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు.

స్ట్రాంగ్ రూముల పరిశీలన

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు.. త్రైమాసిక పరిశీలనలో భాగంగా.. సోమవారం కలెక్టరేట్ లోని ఈవిఎం గోడౌన్ల (స్ట్రాంగ్ రూమ్)ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ఈవీఎంల స్థితి, లోపాలు ఏమైనా ఉన్నాయా.. అని పరి

రాచాయిపేటలో స్పందన

గోపవరం,జులై 3 ప్రభాతవార్త;

మండలంలోని రచాయిపేటలో సోమవారం స్పందనా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల అధికారులందరూ హాజరైయ్యారు. మండల ప్రత్యేకాదికారి మర్రిపాటి నాగరాజు ఆధ్వర్యంలో స్పందనా కార్యక్రమం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడతూ సమస్యలు పరిస్కరించుకొనేందుకు సంబందిత అదికారులు మీ గ్రామంలోకే వస్తూన్నారు.అదికారులు అందుబాటులో ఉన్నప్పుడు అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు.ఎంపిడిఓ హరి నారుయణ మట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా తగిన జాగ్రత్తలు తీసుకొంటున్నామన్నారు.ఈఓపిఆర్‌డి షేక్ హసీనా మాట్లాడుతూ మండలంలో మంచి నీటి సమ్యలు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకొన్నామన్నారు. తాహశీల్దారు దామోదర్‌రెడ్డి పలు అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో హెల్త్‌ఆఫీసర్ శివరామిరెడ్డి,పిఆర్‌ఏఈ చిట్టిబాబు.ట్రాన్స్‌కో ఏఈ చిట్టిబాబు. డిడిఓ వెంకటసుబ్బయ్య,కార్యదర్శి నికిత,ఐసిడిఎస్ సూపర్ వైజర్ లక్ష్మీదేవి,సర్పంచ్ నాగేంద్ర,ఏపిఎం శివప్రసాద్,ప్రజలు పాల్గొర్నారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 3 ప్రభాతవార్త :

ఆషాడ శుద్ధపౌర్ణమి నాడు నిర్వహించే గురు పౌర్ణమి పర్వదినం సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని దొరసానిపల్లె, రామేశ్వరం, వైఎంఆర్ కాలనీ, ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని సత్యసాయిబాబా దేవస్థానాలలో ముందుగా బాబా వారి మూలవి రాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలు, కాకడ హారతి, మందిర ప్రాంగణంలో గురు స్థానం నందు 108 కలశముల ప్రతిష్ఠ, గంగా పూజ, విష్ణు సహస్రనామ పారాయణ, పూలాలంకరణ, ప్రధాన ఉభయదారులకు సత్కారం, సామూహిక సాయి సత్య వ్రతములు, బిక్షా హారతి, ప్రసాద రూప అన్నదానం, దూప్ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, పుం"ఏధుల గుండా బాబా వారి ఊరేగింపు, శేజ్ హారతి నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి ఆలయాలలో.. పట్టణంలోని శివాలయం వీధి, వైఎంఆర్ కాలనీలోని దత్తాత్రేయ స్వామి వారి ఆలయాలలో మూలవిరాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలు, హారతి, మహా నివేదనం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. రాఘవేంద్ర స్వామి ఆలయంలో స్థానిక వసంత పేటలోని రాఘవేంద్ర స్వామి వారి ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలు, మహా నివేదనం, మహా మంగళహారతి నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఎంవిఎస్ ధ్యాన మందిరంలో.. స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని ఎంవిఎస్ ధ్యాన మందిరంలో కైవల్యతీర్థ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా సోమవారం భగవద్గీత పారాయణము, శ్రీ శంకరాచార్య విరచిత గురోరష్టకము, శ్రీ సద్గురు పాదుకాస్తవం, గురుగీత, విష్ణు సహస్రనామ పారాయణం, శిష్యుల ప్రవచనములు, కైవల్య తీర్థ స్వామి, జ్ఞానేశ్వరమ్మ అనుగ్రహ భాషణములు వినిపించారు. పాల్గొన్న శిష్యులను కైవల్య కైవల్యతీర్థ స్వామి ఆశీర్వదించారు.

కరెంట్ అధికారుల నిర్లక్ష్యంతో బర్రె మృతి

పోరుమామిళ్ళ రూరల్, జూలై 03ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పరిధిలో మలకత్తువ సమీపంలో 11 కెవి వైర్లు భూమికి అతి దగ్గరగా ఉండడంతో బర్రెకు తగిలి మృతి చెందింది. కరెంట్ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మనుషుల ప్రాణాలకే ముప్పు. కరెంట్ వైర్లు భూమికి అతి దగ్గరలో నెలల రోజుల నుండి అట్లే ఉండడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

డిజిటల్ విద్యపై భోదించాలి

చాపాడు, జూలై 3 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ లెర్నింగ్. ఐఎఫ్బి ప్లాట్ ఫారం లో కార్యక్రమంలో భాగంగా స్థానిక సిబిఐటి ఇంజనీరింగ్ కళాశాల యందు9 మండలాల జిల్లా పరిషత, అప్పర్ ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ మీద బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, ఎంఈఓ2 వంశీకృష్ణ.. తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

రాజుపాళెం,జూలై03,

ప్రభాతవార్త.

మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో గురుపౌర్ణమి సందర్భంగా సోవారం శ్రీధరణీసీతారా మస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు, అనంతరం అన్నధాన కార్యక్రమను నిర్వహించారు.భక్తులు శ్రీదత్తాత్రేయస్వామి, శ్రీధరణీ సీతా రామస్వామి వారికి విశేషపూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నధానం చేశారు. ఈకార్యక్రమంనకు ఇతప్రాంతాలవారు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.మహిళలు అధికంగా హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు, వ్రతాలు నిర్వహించారు.

కెఎస్ఆర్ఎం కళాశాల అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రధానం

కడప ,జూలై3, ప్రభాతవార్త:

కడప నగర శివారులోని కెఎస్ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డి.మల్లికార్జున రెడ్డి కి సన్ రైజ్ విశ్వవిద్యాలయం, అల్వార్ (రాజస్థాన్) వారు పీ హెచ్ డీ డిగ్రీ పట్టాను ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్ రైజ్ విశ్వవిద్యాలయంలో ఫిజిక్స్ విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ గారి పర్యవేక్షణలో పరిశోధన చేయడం వలన సన్ రైజ్ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్, లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారు ప్రధాన ఆచార్యులు డాక్టర్ విఎస్ఎస్ మూర్తి అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్ హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు డాక్టర్ ఐ.శ్రీవాణి గారు, సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

జగదీష్ న్యూరో కేర్ వైద్యశాలలో డా.క్రాంతిరెడ్డి వైద్య సేవలు

కడప వైద్యవిభాగం, జులై 3, ప్రభాతవార్త:

కడప నగరంలోని ఆర్.ఎస్. రోడ్డులో జగదీష్ మల్టీ స్పెషాలిటీ న్యూరో కేర్ వైద్యశాలలో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డా.క్రాంతి రెడ్డి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వైద్యశాల ఎండీ డా.జగ దీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా.క్రాంతిరెడ్డి కర్నూలు కాలేజీలో ఎంబీబీఎస్, కేరళలో జనరల్ మెడిసిన్, డీఎన్‌బీ కోర్సులు చేశారని, శాంతిరాం వైద్యశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారని తెలిపారు. అన్ని రకాల జనరల్ వ్యాధులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా డా.క్రాంతిరెడ్డి మాట్లాడుతూ జగదీష్ న్యూరో కేర్ వైద్యశాలలో ఐసీయూ వసతులతో కూడిన అధునాతన టెక్నాలజీ పరికరాలతో వైద్యశాలలో వైద్యం అందించడానికి అవకాశం కలిగిందని తెలిపారు.

జులై 5న ప్రొద్దుటూరులో అన్న క్యాంటిన్ ప్రారంభం

టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు వెల్లడి

ప్రొద్దుటూరు, జూలై 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు నాడు మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించారని అదే స్ఫూర్తిగా ప్రొద్దుటూరులో జులై 5న రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా ఉచిత భోజనం అందించే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు వెల్లడించారు సోమవారం స్థానిక పాత బస్టాండ్ సమీపంలో తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్న సమయంలో అన్న క్యాంటీన్లో 1500 మందికి ఉచిత భోజన సదుపాయం కల్పిస్తామని, అలాగే సంచారం క్యాంటీన్ల ద్వారా 500 నుండి 1000 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నాడు చంద్రబాబు నాయుడు స్థాపించిన అన్న క్యాంటీన్ల స్ఫూర్తిగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం అను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి నాయకులు జిల్లా టిడిపి నాయకులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం స్థానిక రాజీవ్ కూడలిలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కడప జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయడం గొప్ప సాహసంగా ఆయన అభివర్ణించారు రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సీఎం సురేష్ నాయుడు మాట ఇచ్చారంటే పట్టుదలతో ముందుకు వెళ్తారని ప్రతిరోజు ఉచిత అన్నదానం చేయడం గొప్ప కార్యక్రమమని అభినందించారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా లెక్కచేయక అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదల ఆకలి తీర్చాలన్నదే సీఎం సురేష్ నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభలో టిడిపి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి రూరల్ నాయకులు మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

పులివెందులకా నిధులు ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్టదా

మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జూలై 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన పులివెందులకు నిధులు విడుదల చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్టదన్నట్లు వ్యవహరిస్తూ ముఖ్యమంత్రి పులివెందులకా లేదా రాష్ట్రానికా అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ప్రశ్నించారు సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన సొంత నియోజకవర్గం పై పెట్టిన దృష్టి ఇతర ప్రాంతాలపై పెట్టకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు ప్రొద్దుటూరులో 520 కోట్ల పనులకు శంకుస్థాపన చేసి ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు శ్రీశైలం ఇంజనీర్ ఇంజనీరింగ్ నిపుణులు సూచన మేరకు పనులు చేయాల్సింది పోయి ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి పంచాయతీలలో పారిశుద్ధ్యాని మెరుగుపరిచేందుకు కూడా నిధులు మంజూరు చేయకన నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజల చేత అభివృద్ధి పనులు చేసి ఖ్యాతి పొందాలను కున్నట్లే పంచాయితీ సర్పంచులు కూడా ఖ్యాతి నా పొందాలనుకుంటారన్న జ్ఞానం కలగలేదా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలలో గత ప్రభుత్వాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కానీ రాష్ట్రంలో అందుకు భిన్నంగా జగన్ పాలన కొనసాగించడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీ సర్పంచ్ల నిధులను మంజూరు చేయాలని సమ్మెలు చేస్తే పోలీసులు అరెస్టు చేయడం వారి హక్కులకు భంగం కలిగించినట్లు కాదా అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గమైన పాలన జగన్ కొనసాగిస్తున్నారని ప్రజలు అర్థించే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జగన్ నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సమాధి కడతారని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య అమీర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు సాయం 10వేలు ఇవ్వాలి

రైతు సంఘం ఆధ్యక్షుడు సుబ్బారెడ్డి

ఒంటిమిట్ట, జూలై3,

ప్రభాతవార్త :

రైతులకుతెలంగాణ తరహా సాగు సాయం ఎకరాకు 10 వేలు ఇవ్వాలనిజిల్లా రైతు సంఘం ఆధ్యక్షుడుఎంవిసుబ్బారెడ్డితెలిపారు. సోమవారం ఆయన ఒంటిమిట్ట సచివాయంలోని ఆదికారులకు వినతి పత్రం ఆందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ50 సంవత్సరాలు నిండిన రైతులకు,కౌలు రైతులకు నెలకు 10వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలనితెలిపారు. ఆలాగే కేరళ తరహా రుణ విమెచన పథకం ప్రకారం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణాన్ని రద్దు చేయాలన్నారు. రైతు బరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువలు, పురుగుమందులు 90 శాతం సబ్సీడీతో రైతేలకు ఆందించాలన్నారు. సాగునీరు ప్రాజెక్టుల నిర్మాణిన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు కట్టా యానాదయ్య,జిల్లా సమితి సభ్యులు సుబ్బరాయుడు తదితరులుపాల్గోన్నారు.

కత్తులతో దాడులకు పాల్పడిన కేసులో ఐదు మంది అరెస్టు

కడప క్రైం,జూలై3, ప్రభాతవార్త:

కడప నగరం కృష్ణ సర్కిల్ వద్ద ఈనెల 1వ తేదీ రాత్రి ఇరువర్గాలు కత్తులతో దాడులు చేసుకున్న కేసు కు సంబంధించి ఐదు మందిని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు పోలీసుల వివరాల మేరకు కడపకు చెందిన షఫీవుల్లా. రఫీ ఉల్లా ఉద్దీన్ లకు మధ్య మనస్పర్థలు ఉండేవని ఒకటో తేదీ రాత్రి ఫోన్లో ఇరువురు గొడవపడి కృష్ణ వద్ద పిలిపించుకొని దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసు సంబంధించి షేక్ అబు బకార్.సయ్యద్ షాకిర్. చింతకుంట షేక్ మహమ్మద్ రఫీ ఉద్దీన్. షేక్ మహమ్మద్ షఫీ ఉల్లా. షేక్ హబీబుల్లా లను అరెస్టు చేసి వారి ని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

1వ వార్డులో 20 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ

ప్రొద్దుటూరు, జూలై 3

ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఒకటవ వార్డులో ఇల్లు లేని 20 మంది నిరుపేదలకు వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి చేతుల మీదుగా సోమవారం ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వార్డులో 300కు పైగా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టా మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఒక లక్ష 80వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే 24 వేల మంది ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి గ్రామ వార్డు వాలంటీర్లు సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

మామిడి పంట కోత తర్వాత ఆచరించవలసిన పద్ధతులపై రైతులకు శిక్షణ

రామాపురం, జులై 03, ప్రభాతవార్త :

మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకటరెడ్డిగారిపల్లి గ్రామ రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరింవలసిన సస్యరక్షణ మరియు సమగ్ర యాజమాన్య పద్ధతులపై సోమవారం రైతు శిక్షణ కార్యక్రమం.నిర్వహించడం జరిగిందని ఉద్యాన శాఖ అధికారిని నాగమణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి లో కాయలు కోసినప్పటి నుండి తగు జాగ్రత్తలను పాటించినట్లైతే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని సూచించారు. కాయలు కోసిన తర్వాత 15-20 రోజులు చెట్లకు విశ్రాంతి నిచ్చిన తర్వాత కొమ్మ కత్తిరింపులు చేపట్టాలని సూచంచారు. గుబురుగా పెరిగిన చెట్లలో సూర్య రశ్మి , గాలి లోపలికి ప్రసరించెల తలపైన కొమ్మలను, తూర్పు పడమర దిక్కులలో ఉన్న కొమ్మలను, ఎండుపుల్ల , చీడపీడలు ఆశించిన కొమ్మలు , తొడిమ కొమ్మలను, ఎండి పోయిన పూత కాడలను కత్తిరించి తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే కోసిన కొమ్మ భాగానికి మరియు చెట్లు పూర్తిగా తడిచెల 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. తొలకరి వర్షాలు పడగానే వాలుకు అడ్డంగా దున్నాలి. దున్నకాలు చేపట్టడం ద్వారా వర్షపు నీరు భూమిలో ఇంకి తేమ శాతం పెంచడం జరుగుతుంది మరియు కలుపుని నివారించుకోవచ్చన్నారు. 10 సంవత్సారాలు పైబడిన చెట్లకు వర్షాధారం తోటల్లో ప్రతి చెట్టుకు 2 కిలోల యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 1.5 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలి. నీటి వసతి కల్గిన తోటల్లో 1 కిలో యూరియా , 5 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ చొప్పున వేయాలి. పిందెలు గోలీ సైజులో ఉన్నప్పుడు మిగతా 1 కిలో యూరియా 750 గ్రాముల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేయాలని సూచించారు. ఎరువులను చెట్లకు 4-5 అడుగుల దూరంలో చేసిన గాడిలో వేసి మట్టిలో కలిపి నీరు పారించాలి. జులై లో పచ్చిరొట్టే పైర్లయిన జనుము, జిలుగా, పెసర, అలసంద, ఉలవలు, పిల్లిపెసర లాంటి పంటలు వేసి పూత దశలో కలియదున్నలని సూచించారు. జింక్, బోరాన్ ధాతువుల లోపాలను నివారించడానికి 5 గ్రాముల జింక్ సల్ఫేట్, 2 గ్రాముల బోరాన్ లీటరు నీటికి లేదా ఫార్ములా-4 పొడిని లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి 15 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలని వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది మాబ్ జాన్ మరియు రైతులు పాల్గొన్నారు.

షిర్డీసాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

వీరబల్లి, జులై 03, ప్రభాతవార్త :

గురుపౌర్ణమి పురస్కరించుకుని సోమవారం స్థానిక షిర్డీసాయి మందిరంలో వైసీపీ నాయకుడు కుళాయి రెడ్డి, చంద్రమ్మ ,శ్రీనివాసులురెడ్డి, దీపా రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. వేద పండితులు రాము స్వామి బాబాకు హోమం చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల ఉన్న గ్రామస్థులు అధికంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి బాబా ఆస్సిస్సులు పొందారు. అనంతరం బాబాను పల్లకిలో గుడి చుట్టూ ఊరేగింపుగా తీసుకెళ్లారు. వచ్చిన భక్తులకు గాలివీటి మురళీ మోహన్ రెడ్డి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామకృష్ణమ రాజు, విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి, నాగమల్ రెడ్డి, మల్లేశ్వర్ రావ్, శైలేశ్వర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వీరనాగిరెడ్డి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం అములుకు వైవియూ తొలి ప్రాధాన్యత

వైవియూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడి

వైవీయూ, జూలై 3 ప్రభాతవార్త :

జాతీయ విద్యా విధానం అమలులో యోగి వేమన విశ్వవిద్యాలయం సత్వర చర్యలతో ముందుకు వెళ్తోందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ వెల్లడించారు. సోమవారం ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులతో సివి రామన్ సెమినార్ హాల్లోని సమావేశ మందిరంలో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ప్రణాళిక బోర్డు కాకినాడలోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో నిర్వహించిన సమావేశంలో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ జగదీష్ కుమార్ జాతీయ విద్యా విధానం- 2020 చేసిన ప్రసంగాన్ని వినిపించారు. అనంతరం ఉపకులపతి చింతా సుధాకర్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థుల సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. విశ్వవిద్యాలయం ఇప్పటికే ఈ విధానాన్ని ప్రారంభించిందని, సంపూర్ణంగా అమలు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వై వి యూ పి జి కళాశాల ప్రధాన చార్యులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి, ఆచార్యులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా సమస్యల పరిష్కారం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జూలై 3 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సాంకేతిక కారణాలవల్ల సంక్షేమ పథకాల లబ్ధి చేకూరకపోవడం లాంటి సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వపరంగా అందాల్సిన ప్రజా సేవలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని 3,4 మరియు 5 వార్డుల సచివాలయాలలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పడకేసిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఇంటికి వాలంటీర్లు గృహసారథులు కన్వీనర్లు వెళ్లి గుర్తించిన సమస్యలకు నేడు పరిష్కారం అయ్యాయన్నారు. మూడవ వార్డులో 245 మందికి, నాలుగవ వార్డులో 160 మందికి, ఐదో వార్డులో 208 మంది దరఖాస్తు చేసుకోగా 190 మందికి పలు రకాల సేవలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి పంపిణీ చేశామన్నారు. ఇంకా ఈ వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే వార్డు వాలంటీర్లకు గాని గృహ సారథుల ఇది తెచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ పివి రమణయ్య మూడో వార్డు వైసిపి ఇన్చార్జి కృష్ణార్జున రెడ్డి నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల రెడ్డి ఐదవ వార్డు ఇన్చార్జి కామిశెట్టి తేజ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ వార్డు వాలంటీర్లు గృహసారథులు సచివాలయ కన్వీనర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

సీతమ్మ తల్లికి స్వర్ణహారం ఇచ్చిన హైదరాబాద్ వాసి

ఒంటిమిట్ట,జూలై3, ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయానికి హైదరాబాద్‌కుచెందిన భక్తుడు సీతమ్మ తల్లికి బంగారు హారం ఆందజేశారు. గురుపౌర్ణమి సందర్భంగా జరిగిన సీతారాముల కాల్యాణానికి విచ్చేసి న హైదరాబాద్‌కు చెందిన సిఎస్ఎన్ మూర్తి దంపతులు బంగారు

ఆధారాలతో కూడిన సమస్యలు విన్నవించండి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

ప్రజలు సమస్యలు విన్నవించేటప్పుడు తగిన ఆధారాలు, డాక్యుమెంట్లతో అర్జీల రూపంలో విన్నవించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆర్డీఓ పలు సమస్యలను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం అర్జీలు ఇస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదని పలువురు తన దృష్టికి తెస్తున్నారని అయితే ఆధారాలతో కూడిన సమస్యలు విన్నవిస్తే తక్షణం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎక్కువగా భూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి విన్నవించిన వారికి విచారణ జరిపి అర్హులుగా ఉన్నవారికి పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

అర్హులందరికి పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జగనన్న సురక్షలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలం, మున్సిపల్ పరిధిల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలకు ఎమ్మెల్యే నవాజ్‌బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు విస్తృతంగా సేవలు అందిస్తున్నారన్నారు. వాలంటీర్ల ద్వారా ఇప్పటికే ఇంటింటా సర్వే నిర్వహించి అర్హులను గుర్తించడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థలో 11రకాల ఉచిత సేవలను ప్రజలకు అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు పొందని వారిని కూడా గుర్తించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఓ వరంలాంటిదన్నారు. గ్రామాల్లో, మున్సిపల్ వార్డుల్లో విశేష స్పందన లభిస్తోందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి, వైస్‌ఛైర్మెన్‌లు చలపతి, నూర్‌అజాం, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ వెలుగు చంద్ర, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

పట్టణ, రూరల్ పరిధిల్లోని సాయిబాబ ఆలయాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. బైపాస్‌రోడ్డులోని సాయిబాబ ఆలయంలో పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు చైతన్య నర్సింగ్ కళాశాల గోపాల్‌రెడ్డి, పలువురు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మచెరువుమిట్ట సాయిబాబ ఆలయం, కోటగడ్డ సాయిబాబ ఆలయం, భర్మావీధిలోని సాయిబాబ ఆలయాల్లో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.

పంచాయితీ కార్మికులకు ఈపీఎఫ్ అమలు చేయాలి

సిఐటియు నాయకులు డిమాండ్

మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

గ్రామ పంచాయితీ పారి శుద్ధ్య కార్మికులకు ఈపిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఎంప్లాయిస్ వర్కర్స్ యూని యన్ (సిఐటియు) గౌరవ అ ధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తెలిపా రు. సోమవారం సిటిఎం రో డ్డులోని డిఎల్‌పిఓ కార్యాలయం నందు కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు 2012 నుంచి ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలని ఆదేశాలు ఉన్నా ఇప్పటి వరకు ఎక్కడా అమలు కాలేదన్నారు. 2019లో జిఓనెంబర్ 57, 132లలో ఈపిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని ఆదేశాలు ఉన్నా పంచాయితీ కార్మికులకు ఇంతవరకు ఎలాంటి అమలు కాలేదన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులను ఆదుకోకపోతే ఈనెల 10నుంచి నిరవధిక సమ్మెకు వెలుతామన్నారు. అనంతరం డిఎల్‌పిఓకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సురేంద్ర, నాగరాజు, వెంకటేష్, గోపాల్, నరసింహులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంలో డిజిటల్ ఎడ్యుకేషన్‌పై ఉపాధ్యాయులకు సాంకేతిక శిక్షణ

కడప, జులై 3 ప్రభాతవార్త :

ప్రాథమిక విద్యా రంగంలో బోధన, అభ్యసనంపై స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధునిక సాంకేతిక బోధన పద్ధతులు, అభ్యసనం పై జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నేడు కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యా అతిథిగా హాజరైన నారాయణ ఎమ్-ఈఓ (కడప) విచ్చేశి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన పిల్లలు పోటీపడేలా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్, స్మార్ట్ టివి ద్వార బ్యేజూస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగు పరిచేందుకు ఉపయోగపడుతుందని ఎందరో పేద విధ్యార్థులకు ఉపయుక్తం అని, ఈ శిక్షణా తరగతులు జులై 3 న ప్రారంభమై 15 వ తేదీ వరకు నిర్వహణ కాలంలో 1400 మంది ప్రభుత్వ టీచర్లు లబ్ది పొందుతారనీ, ఇందులో భాగంగా మొదటి రోజున 12 మండలాల నుంచి 240 మందికి బి.వీర శంకర్, మమతా, విశ్వనాథ్, సాయి తేజా, సునీల్, హుస్సేన్ అధ్యాపకుల ద్వారా,ట్రైనింగ్ ఇచ్చారని ఈ శిక్షణా కాలంలో ప్రభుత్వ స్కూల్ టీచర్లకు కళాశాల ఇంజినీరింగ్ అధ్యాపకుల ద్వారా తర్ఫీదు ఇవ్వనున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ వి వెంకట రమణ, సిస్టమ్ అడ్మిన్ రవి శంకర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

క్షయవ్యాదిగ్రస్తులను దత్తత తీసుకోండి

మెడికల్ సూపరిండెంట్ పద్మాంజలి దేవి

మదనపల్లెక్రైం, జులై 3 ప్రభాతవార్త :

క్షయ వ్యాధి గ్రస్తులను దాతలు ఆదుకొని నిక్షయ్ మిత్రగానమోదు చేసుకొని పౌష్టికాహారం అందించి సహాయ సహకారాలు అందివ్వాలని దాతలకు జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపర్‌డినెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి అన్నారు. టిబి కోసం చికిత్స పొందుతున్న వారికి బలవర్ధకమైన ఆహారం తీసుకోవడానికి ముందుకు రావాలని ప్రజలకు, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు నిక్షయ్ మిత్రగా చేరి దత్తత తీసుకోవడానికి ముందుకురావాలని ప్రజలకు డాక్టర్ తెలిపారు. సోమవారం మదనపల్లె టిబి యూనిట్ పరిధిలో నమోధిత క్షయ వ్యాధిగ్రస్తులకు పిఎం టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయవ్యాధిగ్రస్తులకు దాతలు సహకారంతో పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందతన్నారు. మదనపల్లె వాసలీక్లబ్ అసోసియేషన్ తరపున 60మంది క్షయవ్యాది గ్రస్తులను దత్తత తీసుకొన్నారను. వీరికి ఆరునెలల పాటు పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడుతూ క్షయరోగులకు మందులతో పాటు పౌష్టికాహారం అవసరం అని, ఇందుకోసం మరింత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టిబి రోగులకు పౌష్టికాహార పదార్థాలు అందివ్వాలని ప్రజలను కోరారు.

ఐఎఫ్ఎస్‌లో మెరిసిన జిల్లావాసి

ఆలిండియా 31వ ర్యాంకు సాధించిన భువనేశ్వర్

మదనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీసు పరీక్ష-2022లో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్ద మండ్యంమండలం రెడ్డివారిపల్లెకు చెందిన నారా భువనేశ్వర్ జాతీయ స్థాయిలో 31 ర్యాంకు సాధించాడు. గతరెండు రోజుల క్రితం ఐఎఫ్ఎస్ ఫలితాలు విడుదల చేసింది. ఈ ఫలితాల్లో భువనేవ్వర్ సత్తా చాటాడు. భువనేశ్వర్ తండ్రి ఎన్.వెంకటసుబ్బయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పదవీవిరమణ చేశారు. తల్లి మునివీరమ్మ తంబళ్లపల్లె జడ్పిహైస్కూల్‌లో అసిస్టెంట్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఈ విద్యార్థి మదనపల్లె జ్ఞానోదయ స్కూల్‌లో ఉన్నత విద్యను అభ్యసించాడు. ఈ విద్యార్థిన్ని జ్ఞానోదయస్కూల్ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద్‌రావు, మాజి మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, అన్నమయ్య జిల్లా గాండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు అభినందించారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

కురబలకోట, జులై 3 ప్రభాతవార్త :

అర్హులందరికి సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మట్లివారిపల్లె, నందిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులుగా ఉండి లబ్దిపొందని వారిని గుర్తించి పేర్లు నమోదు చేసి పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఈ క్యాంపుల ద్వారా ప్రజలకు అందుబాటులోకి సర్టిఫికెట్లు వారి దరికి అందాయన్నారు. మట్టివారిపల్లెలో 160మందికి సర్టిఫికెట్లును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నందిరెడ్డిగారిపల్లెలో 120మందికి మదనపల్లె ఆర్డీఓ ఎంఎస్.మురళిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతి రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు సోమిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, వక్ఫ్‌బోర్డు మెంబర్ ఫజురుల్లా, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, వాలంటీర్లు, గ్రామ సెక్రటరీలు, విఆర్ఓలు పాల్గొన్నారు.

ఏక్‌భారత్ శ్రేష్టా భారత్‌లో మిట్స్ విద్యార్థులు

కురబలకోట, జులై 3 ప్రభాతవార్త :

ఏక్ భారత్ శ్రేష్టా భారత్ కార్యక్రమంలో మిట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదిరోజులు పాటు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి 600మంది విద్యార్థులు పాల్గొనగా ఇందులో మిట్స్ కళాశాల నుంచి 5మంది ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఇందులో వెంకటవంశీ, కమరేష్ శ్రావణి, కార్తీక్, లోకేష్‌లు పదిరోజులు పాటు క్యాంపులో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. జాతీయ సమైఖ్యాతా స్ఫూర్తిని క్యాడెట్స్‌లో ప్రోత్సహించడానికి ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ల, ఎన్‌సిసి అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

విశ్వంలో పవర్ బిఐ శిక్షణా తరగతులు

కురబలకోట, జులై 3 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కార్పోరేట్ ట్రైనర్స్ చే సోమవారం పవర్ బిఐ శిక్షణా తరగతులను నిర్వహించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పవర్ బిఐ చేసిన విద్యార్థులకు ఇందులో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కంపెనీ పవర్ బిఐ ద్వారా పర్యవేక్షిస్తుందని ఈశిక్షణా తరగుతులు 12రోజులు పాటు నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తారని కళాశాల ప్రిన్సిపాల్ బి.రమణారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇలాంటి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సబ్‌ఇన్స్‌పెక్టర్‌కు సన్మానం

రామసముద్రం, జులై 3 ప్రభాతవార్త:

మండల కేంద్రలోని పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సబ్‌ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్‌కు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టిసంఘ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిల సేవా సంఘం అధ్యక్షులు శంకరప్ప మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి కేసును పరిష్కరించి న్యాయం జరిగేందుకు ఎస్ఐ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నారాయణస్వామి, శివ, గంగప్ప, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లి హైస్కూల్‌కు ఇన్సినరేటర్ వితరణ

సంబేపల్లి, జులై 3 ప్రభాతవార్త

సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐసిఐసిఐ ఫౌండేషన్ వారు ఇన్సినరేటర్ ను వితరణ చేశారు. సోమవారం మధ్యాహ్నం పాఠశాలలో ఆరోగ్య విద్యపై ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినులకు ఉపయోగపడే ఈ పరికరాన్ని ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధులు రాజేశ్వరి, అనూషాలు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు శానిటరీ ప్యాడ్స్ వాడి పారేసిన తర్వాత అవి చెత్తగా మారి అందులోని ప్లాస్టిక్ పదార్థం ఏళ్లతరబడి విషరసాయనాలు వెదజల్లుతుందన్నారు. దీనివలన పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందన్నారు. విద్యార్థినులు బహిష్టు సమయంలో ఉపయోగించిన శానిటరీ పాడ్లను ఇన్సినరేటర్ లో వేసి బూడిదగా మార్చవచ్చునని అన్నారు. విద్యార్థినులలో ఆత్మ గౌరవం పెంపొందించే విధంగా ఈ పరికరాన్ని పాఠశాలకు వితరణ గావించిన ఐసిఐసిఐ ఫౌండేషన్ వారికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి. హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, సిహెచ్ఓ రాణి, ఏఎన్ ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయినిలు ఉమాదేవి, సుజాత భాయి, సరస్వతి, సుజాత పాల్గొన్నారు

గంజాయతీ మత్తులో ఊగుతున్న యువత

నిద్రపోతున్న అధికారులు : ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్

పీలేరు, జులై 03 ప్రభాతవార్తః

పట్టణంలో యువత గంజాయ అలవాటుపడి మత్తులో ఊగుతున్నారని అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారనిపస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణం దినదినాభివద్ధి చెందుతున్న సందర్భంగా యువత కూడా ఎక్కువగా ఉందన్నారు. చాలవరకు 16-22 సంవత్సరాలలోపు యువకులు గంజాయి, డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులు పత్రికా ప్రకటనలో గంజాయి రహిత జిల్లాగా మన జిల్లాను చేస్తామని చెబుతున్న పట్టణ స్థాయి అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా చాపకింద నీరులా ఈవ్యాపారం సాగుతూ యువతను నాశనం చేస్తూ తల్లిదండ్రుల ఉసురుపోసుకుంటుందన్నారు.వెంటనే అధికారులు నిద్రమత్తు వీడి వీటిస్థావరాలుపై దాడులు చేసి యువతను కాపాడాలన్నారు. ఈనెల రెండవ వారంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు.

కన్నుల పండుగగా గురుపౌర్ణమి వేడుకలు

వాల్మీకిపురం, జులై 03 ప్రభాతవార్తః

పట్టణ శివారు ప్రాంతంలోని వానరగిరి సమీపంలో వెలసిన శ్రీషిరిడిసాయినాధుడి ఆలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో మహా మంగళహారతులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మూల విరాట్‌కు జలాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి బాబా ఉత్సవ విగ్రహానికి పంచామతాభిషేకం పుష్పాంజలి తదితర కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు, భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా అన్నదాత కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. అనంతరం పుష్పపల్లకిపై బాబా వారిని అధిరోహింప చేసి వాల్మీకి క్షేత్రంలోని నాలుగు మాఢవీధుల్లో ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు బాబా వారికి కొబ్బరికాయలు, కర్పూరం సమర్పించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీషిరిడి సాయి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ట్రస్టు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పది రకాల సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసమే జగనన్న సురక్ష

వాల్మీకిపురం, జూలై 03 ప్రభాతవార్తః

ప్రజలకు అవసరమైన దాదాపు 10 రకాల సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని స్థానిక తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్ అన్నారను. సోమవారం మండలంలోని విఠలం పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమాన్నినిర్వహించి ప్రజలకు ఉచితంగా మంజూరు చేసిన పలు రకాల సేవలకు సంబంధించి సర్టిఫికేట్లును తహశీల్దారు పంపిణీ చేశారు. తహశీల్దారు మాట్లాడుతూ గతంలో ఏదైనా కుల, ఆదాయ, జనన, మరణ సర్టిఫకేట్లు కావాలంటే మీసేవ, కేంద్రంలోను లేక గ్రామ సచివాలయంలో వెళ్లి నిర్దేశించిన రుసుం చెల్లించి సర్టిఫికేట్లు పొందేవారని ప్రస్తుం జగనన్న సురక్ష ద్వారా మీ గ్రామం మీఇంటి వద్దకే వచ్చి ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా సర్టిఫికేట్లును అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు కోరారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచి శ్వేత, మోహన్ రెడ్డి, సురేష్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి

నిమ్మనపల్లె, జులై 3 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని సాయిబాబా ఆలయాల్లో సోమవారం గురుపౌర్ణమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. షిర్డిసాయిబాబ ఆలయంలో ఆలయ పూజారులు సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తచే పుష్పాలతో సాయిబాబను అలంకరించి, పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మేడా విజయశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

నందలూరు, జులై 3 ప్రభాతవార్త

నందలూరు మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి వారి కళ్యాణం సందర్భంగా వచ్చే భక్తులకు నందలూరు దాసరిగడ్డ నడివీధి గంగమ్మ గుడిదగ్గర రాజంపేట యువ నాయకుడు మేడా విజయశేఖర్‌రెడ్డి (మేడా పెద్దబాబు) ఆధ్వర్యంలో గొప్ప అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపు 4 వేల మంది భక్తులకు గొప్ప అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్న ప్రసాదంలో భక్తులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బద్వేలులో ప్రభుత్వ ఉర్దూ కళాశాలను మంజూరు చేయాలి

– ఆవాజ్ కమిటీ డిమాండ్

బద్వేలు అర్బన్, జూలై 03 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని సోమవారం బద్వేలు మహబూబ్ నగర్ వీధిలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల ఆవరణం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి.చాన్ బాషా, బద్వేలు పట్టణ ఆవాజ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఏ.సత్తార్, ఎస్.అన్వర్ బాషా మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో సుమారు 3 లక్షలు జనాభా కలిగిన ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడ దురదృష్టకరం అన్నారు. గత 3 సంవత్సరాలుగా 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు 11, 12 తరగతులు విద్యాభ్యాసం చేయాలంటే కడప, ప్రొద్దుటూరు లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోవాలంటే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారన్నారు. ఈ పాఠశాల నందు 180 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని, గత 3 సంవత్సరాల నుండి బద్వేలు పట్టణంలో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన ప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవచూపి ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని కోరారు. లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.కార్యక్రమంలో గురుమూర్తి, ఎస్.మహీర్, మస్తాన్, ఖాజాగౌస్, బాషా, నాగూర్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తప్పు చేసిన అధికారులకు శిక్ష తప్పదు

– తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, జులై 03ప్రభాతవార్త:

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సమాయత్తం కావలసిన సమయం అసన్నమైందని, ఇందులో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లాలని, తెదేపా పథకాలను వివరించాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కమలాపురం తెదేపా కార్యాలయం ఆవరణంలో భవిష్యత్ గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా ఇంటింటి ప్రచారం నిర్వహించే కార్యక్రమంలో ఎలాంటి కార్యాచరణ చేపట్టాలని, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. ఈనెల 5వ తేదీ నుండి కమలాపురం నియోజకవర్గంలో జులై 5వ తేదీ నుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే విధంగా కుటుంభాల వివరాలను అడిగి తెలుసుకుని తెదేపా అమలు చేయబోయే పథకాలను క్షుణ్ణంగా వివరించాలన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తున్నారని అభినందించారు. ఎమ్మెల్యే తప్పుడు కేసులు పెట్టి జైలూకు పంపడం జరిగిందన్నారు. ఎస్సీ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందుకు కారకులైన వారు జైలుకు పోక తప్పదన్నారు. కడపలో జరిగిన హత్య లోకేష్ ప్రమేయంతోనే జరిగిందని అనడం ఈ ప్రాంత వైసిపి నాయకులకు సిగ్గులేదన్నారు. తప్పుడు చేసిన అధికారులను ఇంటికి పంపిస్తామన్నారు. జిల్లాలో తెదేపా 4,

సోమశిల వెనక జలాలు, వెలిగల్లు రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం

– జిల్లా మత్స్య శాఖ అధికారిణి సుష్మిత

రాయచోటి, జూలై 03ప్రభాతవార్త:

జిల్లాలోని సోమశిల వెనుక జలాలు, వెలిగల్లు రిజర్వాయర్‌లో చేపల వేట నిషేధం గురించి ఉన్న నేపథ్యంలో ఎవరు చేపలు పట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుష్మిత సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమశిల వెనుక జలాలు, వెలిగల్లు రిజర్వాయర్, పరివాహక ప్రాంతాలలో ఈనెల 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు చేపల వేట నిషేదమన్నారు. చట్టవ్యతిరేకంగా చేపలు పట్టడం చేస్తే అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

బద్వేలు, జూలై 03 ప్రభాతవార్త :

గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయి నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో సాయి నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రత్యేక అలంకారంతో సాయినాథుడు భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామున 5 గంటల నుండి విశేష సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనార్థం ఆలయాలకు బారులు తీరారు. మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరాయంగా సాయినాథుడికి పూజలు చేశారు. సాయినామ స్మరణతో ఆలయాల చుట్టూ పరిస రాలు మార్మోగాయి. ఆలయ నిర్వాహకులైన నోబుల్ విద్యాసంస్థ అధినేత శంకర్ రెడ్డి భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్‌తో పాటు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, వార్డు ఇన్‌ఛార్జ్, ఆలయ నిర్వాహకులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న మరొకరి జీవితాన్ని కాపాడిన వారవుతారని వారన్నారు. ప్రతి యేటా గురుపౌర్ణమి నాడు వందల సంఖ్యలో రక్తదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే మాదిరిగా ఈసారి కూడా పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ గుర్తింపు కార్డులు అందజేసి అభినందించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో సాయి భక్తులు పాల్గొనడం వలన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు శంకర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేశారు.

టిప్పర్ ఢీకొని 7 మేకలు మృతి

పోరుమామిళ్ళ రూరల్, జూలై 03ప్రభాతవార్త:

మండలంలోని రామేశ్వరం గ్రామంలో రాత్రి 12 గంటల సమయంలో వర్షం పపడుతుండడంతో తోట నుండి ఇంటికి మేకలను రోడ్డుపైతోలుకెళ్తున్న టిప్పర్ మేకల మందపై దూసుకెళ్లడంతో నారాయణరెడ్డి, సవరం లక్షుమయ్యకు చెందిన 7 మేకలు మృతి చెందాయి. టిప్పర్ ఆపకుండా వెళ్లడంతో వెంటనే వెనుక నుండి వస్తున్న కారు డ్రైవర్ టిప్పన్‌ను వెంబడించి టిప్పర్ ఫోను వెనుక నుండి (టిప్పర్ నెం. ఎపి07 టిఎన్ 3569) తీసి మలకత్తువ చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వ హిస్తున్న పోలీసులకు అందజేశారు.

గుడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం

దువ్వూరు,జూలై03,ప్రభాతవార్త.

మండల పరిధిలోని గుడిపాడులో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి అర్హులకు సేవా దృవపత్రాలను అధికారులు అందించారు.కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ రమా కుమారి,యంపిడిఓ జగదీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈనెల చివరివరకు జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందించు 11రకాల ఉచిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంనకు సర్పంచ్ ఎంపిటిసి సభ్యులు గైహాజరు కావటం విశేషం. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆనందరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

రాజుపాళెం, జూలై 03, ప్రభాతవార్త.

జగనన్న సురక్షకార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా అందించు11 రకాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వాలెంట్రీలు ఇంటివద్దకు వచ్చి మీకు కావలసిన సేవలను తెలుసుకొని అందించుసేవాకార్యక్రమాలు ఎంతగానో ఉపయోకరం అని అధికారులు కోరారు. మండల పరిదిలోని కూలూరు గ్రామ సచివాలయంలో సోమవారం జగనన్న సురక్షకార్యక్రమంను నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్రకుమార్, సర్పంచ్ శ్రీధర్,తాసిల్దార ఇందిరారాణి,యంపిడిఓ సయ్యద్ హున్నీసా,ఇఒపిఆర్‌డి షాకీర్‌ఆలీఖాన్,ఏఓ శివరామక్రిష్ణారెడ్డి,ఏపియం జయరాజు, తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు అవసరమైన సేవలకొరకు దరఖాస్తుచేసుకున్న వారికి 343 మందికి సేవాదృవపత్రాలను అందించారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

చిట్వేలి, జులై 3 ప్రభాతవార్త

అజ్ఞాన చీకట్లను తొలగించి సత్‌మార్గాన్ని సూచించిన గురువు వ్యాస మహర్షి జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం చిట్వేలి మండలంలోని శ్రీకృష్ణ, సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. గరుగుపల్లె రోడ్డుమార్గంలో, కొత్తపల్లె, ఎం. వడ్డిపల్లె, కెఎస్ అగ్రహారంలో గల శ్రీసాయిబాబా ఆలయాల్లో, ఎం.వడ్డిపల్లెలోని శ్రీకృష్ణ ఆలయంలో వేకువజాము నుండి అభిషేకా లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూలరోడ్డు నగిరిపాడు ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించరు. ఈ కార్య క్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో వైభవంగా గురు పౌర్ణమి

రాయచోటి టౌన్, జూలై 03ప్రభాతవార్త:15

రాయచోటి నియోజకవర్గం లోని ప్రసిద్ధి దేవాలయాలను సోమవారం గురుపౌర్ణమి సందర్భంగా పలువురు ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. రాయచోటి పట్టణం శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు దక్షిణామూర్తి వీరభద్రస్వామి పాదములకు భక్తులు పూజలు నిర్వహించారు. దేవాలయానికి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు. చాలా మంది విద్యావంతులు, ఉద్యోగులు తమ చదువు చెప్పిన గురువులను పూజించి ఆశీస్సులు అందుకున్నారు.

అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

భక్తులతో పోటెత్తిన సాయిబాబా ఆలయాలు

రాజంపేట అర్బన్, జులై 3 ప్రభాతవార్త

పవిత్ర గురుపౌర్ణమి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీషిర్డీ సాయిబాబా ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులతో బాబా ఆలయాలు పోటెత్తాయి. తెల్లవారుజామునుంచే అభిషేకాలతో ఆలయాలకు గురుపౌర్ణమి శోభ సంతరించుకుంది. జాతీయ రహదారిలోని గుండ్లూరు సద్గురు సాయినాథుని ఆలయంలో ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. కూచివారిపల్లె సాయిబాబా ఆలయంలో బెంగుళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో స్వామిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే సాయినగర్ లోని బాబా ఆలయంలోను, రామ్‌నగర్‌లోని సద్గురుసాయి మందిరంలోను, డిబిఎన్ పల్లెలోని సాయిబాబా ఆలయంలోను ప్రత్యేక పూజలు జరిగాయి. తెల్లవారు జామున కాగడ హారతితో ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. హారతి అనంతరం సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అనంతరం రంగు రంగుల పుష్పాలతో, గజమాలతో సాయినాథుని అలంకరించారు. అష్టోత్తర శత నామావళితో పాటు సాయి జపాన్ని నిర్వహించారు. కూచివారిపల్లె బాబా ఆలయం వేలాదిమంది భక్తులతో పోటెత్తింది. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి ఆలయం చుట్టూ పల్లకిసేవ జరిగింది. బాబా పల్లకిసేవ వెంట మహిళా భక్తులు కోలాటాన్ని ప్రదర్శించారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు మేలు

గాలివీడు, జూలై 02ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం వల్ల పేదలకు ఎంతో మేలు కలుగుతుందని వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ వద్ద లైఫ్‌లైన్ హాస్పిటల్ కడప, గాలివీడు అమీన్ మెడికల్ స్టోర్స్, ల్యాబ్ ఆధ్వర్యంలో కడప నగరానికి చెందిన లైఫ్‌లైన్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా గాలివీడు తదితర ప్రాంతాల ప్రజలు వందలాది మంది వైద్య సేవలు పొందడం, పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముందు ఇటువంటి శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఎస్ఐ వెంకట శివకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారుకార్యక్రమంలో మండల వైసిపి యువనాయకులు కసిరెడ్డి వెంకటశివారెడ్డి, మండల వైకాపా మైనార్టీ యువనాయకుడు నిజాముద్దీన్,వైసిపి నాయకులు గోపినారెడ్డి, సుబ్బారెడ్డి, లైఫ్‌లైన్ ఆసుపత్రి వైద్యులు, అమీన్ మెడికల్ స్టోర్ యాజమాన్యం పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు సూర్య సేవలు అభినందనీయం

– ఎంపీటీసి కలవకూరి రమణ

బద్వేలు అర్బన్, జూలై 03 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర్గ స్థాయిలో కరోనా మహమ్మారి సమయంలో పలు దఫాలు నిరుపేద ప్రజలకు చేయూతనివ్వడంలో సూర్య యూత్ స్టైల్ మెన్స్‌వేర్ వల్లంకొండు సూర్య ఎంతగానో సేవలందించారని రంగసముద్రం ఎంపీటీసి కలవకూరి రమణతో పాటు పలువురు అన్నారు. సోమవారం సూర్య యూత్ స్టైల్స్ ప్రొప్రైయిటర్ వల్లకొండు సూర్య జన్మదిన సందర్భంగా బద్వేలు ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా తెలుగు గంగ కాలనీలోని ఆనంద నిలయం అనాధాశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు, తినుబండారాలను వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు అనేక రకాలుగా బద్వేలు పట్టణంలోనే కాకుండా పరిసర మారుమూల ప్రాంతాలలో దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం చేయడమే కాకుండా వారి వ్యాపారంలో సంపాదించిన ఆదాయంలో కొంత మేరకు నిరంతరాయంగా ఆర్టీసి బస్టాండ్, మసీదులు, రోడ్డుపై తిరుగుతున్న యాచకులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా నిరుపేద ప్రజలకు నిత్యావసర సరుకులు, బియ్యం వితరణ, పేద విద్యార్థులకు చేయూతనివ్వంలో వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందించదగ్గ విషయమని వారి సేవలను కొనియాడారు. అనంతరం పలువురు అభిమానులు, నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు సూర్యాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, కలకూరి క్రిష్ణయ్య, రంగసముద్రం ఎంపీటీసి కలవకూరి రమణ, షేక్ మస్తాన్, కేశాలు, శివ, పాపయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

చిట్వేలి ఎంఇఒగా కోదండనాయుడు

చిట్వేలి, జులై 3 ప్రభాతవార్త

చిట్వేలి మండల విద్యాశాఖ అధికారిగా ఎ.కోదండనాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు కర్నూలు జిల్లా ఆలూరులో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదోన్నతిపై చిట్వేలి మండల విద్యాశాఖ అధికారిగా ఈయన నియమితులయ్యారు. కాగా చిట్వేలి ఎంఇఒగా పనిచేస్తున్న మహేశ్వరరావు చిత్తూరు జిల్లా ఎదురు కుప్పంకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఇఒ కోదండనాయుడు మాట్లాడుతూ విద్యాశాఖలో స్థితిగతులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుని కృషి చేస్తానన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

రాయచోటి, జులై 3 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాలలో పాలిటెక్నిక్ కోర్సు నందు సివిల్, మెకానికల్ ,ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలో ప్రతిభ కనబరిచి ఈసెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి బి .ప్రకాష్ రాయల్ రాష్ట్రస్థాయిలో 68వ ర్యాంకు, ఎలక్ట్రికల్ విభాగం నుండి ఎస్ .కాజా మొహిద్దిన్ రాష్ట్రస్థాయిలో 560 వ ర్యాంకు, ఇతర విభాగాల నుండి 15 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి యూనివర్సిటీలలో ఉన్నత విద్య అభ్యసించడానికి అర్హత సాధించారని తెలియజేశారు. కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం రెండవ సంవత్సరం నుండి ఈసెట్ ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ రీజనింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తున్నామని వివరించారు. కళాశాలలో అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసానిచ్చారు. ఈ ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు ,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకాన్ని ఉపయోగించుకోవాలి

– ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధలు

పోరుమామిళ్ళ రూరల్, జూలై 03ప్రభాతవార్త:

జగనన్న సురక్ష పథకాన్ని, సంక్షేమ పథకాలు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మలు కోరారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ఉపసర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మన సభలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు డైరెక్ట్‌గా అందించారని ఎరికైనా ఈ పథకాల్లో ఏ ఒక్క పథకం అందకపోయినా సురక్ష ద్వారా వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సలహాదారుడు ఎ. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన జగనన్నదనన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న జగనన్నపై, వైసిపి నేతలపై ఇతర పార్టీలు పనికారాని విమర్శలు చేస్తున్నాయని వీటిని ప్రజలు గమనిస్తున్నారని ఎవరైతే ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకుంటారో వారినే ప్రజలు తిరిగి తమ నాయకుడిగా చేస్తారన్నారు. జగన్ చేసిన అభివృద్ధి వంచన పథకాలను ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపల్లి రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై ఇంటింటి సర్వే

– అడిషనల్ డిహెచ్‌వో డా॥ ఖాదర్ వల్లి

బ్రహ్మంగారి మఠం, జూలై 03 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా సురక్షితంగా ఉండాలని హెల్త్ సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టి కుష్ఠు వ్యాధిపై సర్వే చేసి రికార్డులను పరిశీలించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ డిహెచ్‌వో డా॥ ఖాదర్ వల్లి వైద్య సిబ్బందితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ప్రభుత్వ వైద్యశాల పరిధి వరకూ ప్రతి ఇంటిని సర్వే చేసి వారి ఆరోగ్య వివరాలను నమోదు చేసుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో జిల్లా అధికారుల ఆదేశాలతో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్య సిబ్బందితో కలిసి సర్వేను వేగవంతం చేయాలని, వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వే చేయాలని ఆదేశాలు ఉన్నా కొందరి నిర్లక్ష్యం వలన సర్వే చేయడం లేదని మా దృష్టికి వచ్చిందని, ఆశా కార్యకర్తలు, సిబ్బంది నిర్లక్ష్య ధోరణి మానుకొని ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నేషనల్ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలని సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా॥ మల్లేష్, హెల్త్ అసిస్టెంట్ మాధవ నాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ రమణ కుమార్, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు అందని ఫలితాలను అందించడమే జగనన్న సురక్ష

అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం

రైల్వేకోడూరు రూరల్, జులై 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ పథకాలు ఎవరికైనా అందకుండా ఉండడంతో అర్హులైనవారు జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు గ్రామీణ ప్రాంతాల్లో తహశిల్దారు బృందంతో ప్రత్యేకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ఎవరైనా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు అందనిచో సంబంధిత వ్యక్తులు ఆయా గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న సురక్షిత పథకం ద్వారా పలు రకాల అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ముఖ్యంగా ప్రతిఒక్కరికి మేలు జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే పథకాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఒక్కసారిగా జగన్‌మోహన్‌రెడ్డి అన్ని గ్రామీణ ప్రాంత ప్రజలకు జగనన్న సురక్షను అందరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, తహశిల్దారు రా మ్మోహన్, అధికారులు పాల్గొని బాధితులతో పత్రాలను అందజేశారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పోరుమామిళ్ళ రూరల్, జూలై 03ప్రభాతవార్త:

మండలంలోని గిరినగర్ కాలనీకి చెందిన బెల్లం సోని (23) అనుమానాస్పద స్థితి మృతి చెందారు. బెల్లం నారాయణకు సోనియాతో 10 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి సౌమ్య (9), నాగహంసిత (7)కుమార్తెలు కలరు. తల్లి మృతితో కుమార్తెలు అనాధలుగా మారారు. పోస్టుమార్టం నిమిత్తం సోని మృతదేహాన్ని పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుమార్తె అనుమానాస్పద మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ సోని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మాధవరాయుడు సన్నిధిలో అన్నదానం

అట్లూరు, జూలై 03 ప్రభాతవార్త :

మండలంలోని మాడపూరు పంచాయతీలోని పురాతనమైన మాధవరాయుని స్వామి సన్నిధిలో గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం యువకులైన సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తున్న మీకు గతంలో మాడపూరు అన్నమయ్య అమ్మమ్మ ఊరు మాడపూరు కావడంతో గత చరిత్ర తెలుసుకున్న యువకులు చందాల రూపంలో పురాతనమైన పాడుబడిన మాధవరాయుని స్వామికి గ్రామస్తులందరినీ చైతన్యపరిచి గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమేశ్వరపురం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పట్టెం వెంకట సుబ్బారెడ్డి పురాతన దేవాలయాలు శిథిలావస్థలో ఉన్నా, అలాగే పారిశుద్ధ్యంపై ఎనలేని సేవ చేస్తున్న వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గతంలో మాడపూరులో పురాతన మాధవరాయుని స్వామిని గుర్తించడంలో ప్రధాన పాత్ర పోషించిన, అలాగే కనుమరుగైన దూప, దీప, నైవేద్యాల కోసం ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డికి గ్రామస్తులు ఇలాగే కనుమరుగైన దేవాలయాలను వెలికి తీయడంతో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇంకా మండల ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. గతంలో మాడపూరులో వందల కుటుంబాలు అన్నమయ్య సంతతికి చెందిన వంశస్తులు పురాణాల ప్రకారం అన్నమయ్య మాడపూరు మనుమడనే ఉద్దేశ్యంతో వైభవంగా కార్యక్రమం నిర్వహించారు.

అనగాదేవి శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

బద్వేలు, జూలై 3 ప్రభాతవార్త :

తెలుగుగంగ కాలనీలో ఉన్న అనగాదేవి శ్రీ దత్తాత్రేయ స్వామి గుడిలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఆలయ ధర్మకర్త ఒద్దిబోయిన లక్ష్మినరసింహా, యానాది రెడ్డి, శారద, ఆలయ అర్చకుడు శ్రీను స్వామి ఆధ్వర్యంలో దత్తాత్రేయకు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది.

పుల్లంపేటలో జగనన్న సురక్ష

పుల్లంపేట, జులై 3 ప్రభాతవార్త

పుల్లంపేట గ్రామ పంచాయతిలో సోమవారం నుండి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సర్పంచ్, కార్యదర్శులు శ్రీనివాసుల రెడ్డి, పెంచలయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించి ఇంటింటికి వెళ్లి లబ్దిదారుల సమస్యలను తెలుసుకుంటూ వారికి కావాల్సిన పనులను నమోదు చేయడం జరుగుతుందని కార్యదర్శి పెంచలయ్య వివరించారు. అదేవిధంగా కొత్తపేట సచివాలయ పరిధిలో మండలస్థాయి అధికారులతో జగనన్న సురక్షపై గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అయితే ఈ కార్యక్రమంపై ప్రజలు కొత్తపేటలో కొంత ఆసక్తి కనబరచకపోగా ప్రజల్లో హాజరు శాతం తక్కువగా ఉన్నట్లు అక్కడ పాల్గొన్నవారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పార్థసారధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెదేపాలోకి కొనసాగుతున్న వలసలు

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెదేపా జాతీయనేత నల్లారి

పీలేరు, జూలై 03 ప్రభాతవార్తః

పీలేరు నియోజకవర్గం పరిధిలోని కలికిరిలో తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రోజురోజుకు తెదేపాలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఆక్రమంలోనే రాష్ట్రంలో వైసీపీ నాయకులు అరాచకాలు తెదేపా నాయకుల కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతుండడంతో ము